రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ప్రతి ఒక్కరు ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలి : రాణి



మాట్లాడుతున్న అంగన్‌వాడి సూపర్‌వైజర్ రాణి

**పెద్దేముల్, మే 9, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని అంగన్‌వాడి సూపర్‌వైజర్ రాణి అన్నారు. గురువారం గోపాల్‌పూర్ అంగన్‌వాడి కేంద్రంలో ఓటు హక్కుపై దివ్యాంగులకు, వయోవృద్ధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాణి మాట్లాడుతూ ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, భాధ్యత గల పౌరునిగా ప్రతి ఒక్కరు ఓటు వేయాలని సూచించారు. కులం, మతం, జాతి భేదం లేకుండా ఓటు హక్కును కచ్చితంగా 100 శాతం వినియోగించుకోవాలని అన్నారు. అంగన్‌వాడి టీచర్లు లలిత, లక్ష్మి, రేణుక, సీసీ నర్సమ్మ, కార్యదర్శి, కారోబార్ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ నర్సింహారెడ్డిపై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం

**మేడ్చల్, మే 9, ప్రభాత్తవార్త :** మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డిపై 16 మంది మున్సి పల్ కౌన్సిలర్లు మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు మానస శ్రావన్ కుమార్, సరితా మల్లేష్ గౌడ్, దేవరాజ్, స్వామియాదవ్, మణికంఠ గౌడ్, సాయికుమార్, నాగరాజు, శివకుమార్, సుహాసిని, ప్రియాంక మధూకర్ యాదవ్, హరికృష్ణ యాదవ్, భవాణి రాఘవేందర్ గౌడ్, కృష్ణవేణి రవీందర్‌రెడ్డి, మాధవి నరేందర్, కౌడె మహేష్‌లు అవిశ్వాస తీర్మాణాన్ని అందజేశారు.



అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు



క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు మెమెంటోలను అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెంటయ్య తదితరులు

## ఆటల్లో గెలుపు ఓటములు సహజం

### ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి

**పూడూరు, మే 9, ప్రభాతవార్త :** ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజం,ఓడినవారు నిరాశకు గురికాకూడదని,నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.గత నెలరోజులుగా పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడలో తిర్మలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన తాండూరు జట్టుకు రూ.70వేలు,ద్వితీయ స్థానం పొందిన మన్నెగూడ జట్టుకు రూ.30వేల నగదుతోపాటు మెమెంటోలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిద్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు.ఆటల్లో చురుకుగా పాల్గొనేవారికి శారీరక దారూఢ్యంతోపాటు మానసికోల్లాంగా ఉండే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాద్యక్షులు కడుమూరు ఆనందం, పి రఘునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పెంటయ్య,శ్రీనివాస్,శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు సురేందర్, నాయకులు అజీంపటేల్,జుబ్బురు రాములు,శ్రీనివా స్‌గుప్తా, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,మండల యువ జన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ కమిటి లీగల్ కన్వీనర్‌గా న్యాయవాది బర్మా చక్రపాణి

**మేడ్చల్, మే 9, ప్రభాత్తవార్త :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి లీగల్ సెల్ కన్వీనర్‌గా ప్రముఖ న్యాయవాది బర్మా చక్రపాణి నియమితులయ్యారు. ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని కట్టబెడుతున్నట్లు లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేస్తూ నియామక పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా బర్మా చక్రపాణి మాట్లా డుతూ తనపై ఎంతో నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను వమ్ముచేయకుండా నెరవేరుస్తాని అన్నారు. తనకు ఈ పదవిని అప్పజెప్పిన కాంగ్రెస్ అధినేత్రలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఊఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, టిపిసిసి అధ్యక్ష డు, సీఎం రేవంత్‌రెడ్డి, లీగల్‌సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోటీలో ఉన్న అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో ఆరు సింబల్స్ లోడింగ్ పూర్తి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో గుర్తులు లోడ్ చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 9, ప్రభాతవార్త** మల్కాజ్‌గిరి ఎంపి స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో మ ల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం ఆరు సింబల్స్ లోడింగ్ యూనిట్లను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచటం జరిగిందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ ఆరు సింబల్స్‌ను యూనిట్స్‌లో లోడింగ్ చేయటం జరిగిందన్నారు. ఆ తరువాత వాఇని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చటం జరిగిందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు, పోటీలో ఉన్నఅభ్యర్థుల ఏజెంట్లు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు చివరి రోజు

### సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకోవాలి

### మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 9, ప్రభాతవార్త** ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఈ నెల 10వ తేదీ (శుక్రవారం) చివరి రోజు అని సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకోవాలని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సూచించారు. మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ పరిధిలో ఉన్న ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు మే 10వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశానిన బ్యాలెట్ ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారి కోరారు.

## ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులదే కీలక పాత్ర

### అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్

**కొడంగల్,మే 9ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులదే కీలక పాత్ర అని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గ స్థాయి సెక్టోరియల్ అధికారులతో ఏర్పాటు చేసిన శిక్షణలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.పోలింగ్ తేదిన తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.సమావేశంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్, తహశీల్దార్ విజయ్‌కుమార్‌తోపాటు సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు

### జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి నారాయణ రెడ్డి



ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** పార్లమెంటరీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి నారాయణ రెడ్డి తెలిపారు.బుధవారం చేవెళ్ల ప్రాంతంలో ఉన్న బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో చేవెళ్ల పార్లమెంటరీ లెక్కింపు కేంద్రంలో బుధవారం ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా ,ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్లా,పోలీస్ పరిశీలకులు కాలు రామ్ రావత్,పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి,చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి శశాంక, వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది.అనంతరం చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలు పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని చేవెళ్ల ప్రాంతంలోని బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,పరిగి,తాండూరు నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను ,సిలింగ్ గదులను,సిసి కెమెరాల పనితీరును వారు నిశితంగా పరిశీలించారు.పరిగి, వికారాబాద్ నియోజవర్గాల ఓట్ల లెక్కింపును బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలోని రెండవ అంతస్తులో అదేవిధంగా తాండూరు నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపును మూడవ అంతస్తులో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కౌంటింగ్ కేంద్రాలను వెళ్లేదారిని స్పష్టంగా తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఎన్నికల సామాగ్రి ఎక్కువగా ఉన్నందున పైన ఉన్న అంతస్తులోకి సామాగ్రిని చేర్చవలసి ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని యువ కూలీలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.వివిప్యాట్‌లు,బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను పోలింగ్ కేంద్రాల వారిగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా అమర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.వాహనాల పార్కింగ్ నిమిత్తం స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు.కౌంటింగ్ కేంద్రాల సందర్శనలో పరిగి తహసీల్దార్ ఆనందరావు,చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య,పరిశీలకుల లైసెన్ అధికారి శంకర్ నాయక్,రెవెన్యూ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న భజరంగ్‌ధళ్, విహెచ్‌పీ నాయకులు

## రామ్‌లల్లా అక్షింతలపై సిఎం వ్యాఖ్యలు గర్హనీయం

**ఘట్‌కేసర్, మే 9, ప్రభాతవార్త:** అయోధ్య శ్రీరామమందిరం రాంలల్లా ప్రతిష్టను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని భజరంగ్‌దళ్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు-విశ్వహిందూపరిషత్ ఉప్పల్ జిల్లా ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్‌ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిసరన వ్యక్తం చేసి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఎన్నికల ప్రచారంలో అయోధ్య రామ్‌లలా అక్షితలను, హిందువులను, హిందు దేవ దేవతలను అవమానపరిచే విధంగా కించపరిచిన సీఎం వెంటనే హిందూ జాతికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ ఉప్పల్ జిల్లా ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్, నాగరాజు, అరవింద్, నరసింహారెడ్డి, సదానందం, ఉదయ్, రిషి గణేశ్ గౌడ్, కృష్ణయాదవ్, గణేశ్‌యాదవ్, చందుగౌడ్, వేణు, శ్రావణ్, సంతోష్, శివ, సన్నీ, ప్రవీణ్, మనోజ్‌కుమార్, అభినవ్, ఓంకార్, రాం, నరేందర్, రజినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తప్పిదం.. ఓటర్లకు తిప్పలు

### ఎన్నికల నియమావళికి తిలోదకాలు

### ఒక గ్రామం ఓట్లు మరో గ్రామంలో....

### పట్టించుకోని అధికారులు



తహసీల్దార్ కార్యాలయం జిల్లెడు చౌదరిగూడ

**జిల్లెడు చౌదరిగూడ, మే 9,(ప్రభాతవార్త):** అధికారులు చేసిన తప్పిదాలకు ఓటర్లకు కొత్త ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్నికల కమిషన్ ఎంతోప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుని ఓటర్లను అనేక విదాలుగా చైతన్యపరిచేందుకు ప్రయత్నం చేస్తుంది. ఓటరు శాతం పెంచేందుకు అనేక విధాలుగా కృషి చేస్తుంది. కాని కొంత మంది కింది స్థాయి అధికారుల నిర్లక్షం వల్లన ఎన్నికల కమిషన్ నిబంధనలకు తూట్లు పడుతున్నారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలకుండ చూసేందుకు నూతన బూత్‌లను ఏర్పాటు చేశారు. కాని నిర్వాహన సరిగ్గా లేకపోవడం వల్లన తప్పుల తడకగ మారింది నూతన బూతుల ఎంపిక. మండలంలోని ఆయా గ్రామాలలో నూతనంగ పది బూతు లను ఏర్పాటు చేశారు. ఇందులో గాలిగూడ నుంచి నంద్యాతాండకు నూతనంగ ఏర్పాటు చేసిన బూత్‌లో దాదాపు 300మంది గాలిగూడ ఓటర్లు నంద్యా తాండాకు మారారు. దీంతో ఓటర్లకు కొత్త సమస్య తలెత్తింది, కొత్త బూతు ఏర్పాటు చేయడం వల్లన వేరే చోటుకు వెల్లి ఓటు వేయాల్సిన పరిస్థితి నెలకొందని ఓటర్లు వాపోతున్నారు. అలాగె జాకారం నుంచి వాచ్యాతాండ, ఇంద్రానగర్ నుంచి తూంపల్లి. తుమ్మలపల్లి నుంచి లచ్చంపేట, చౌదరిగూడ నుంచి జిల్లెడు, పద్మారం నుంచి ఎల్కగూడ గ్రామాలకు ఓటర్లను అధికారులు మార్చారు. దీని వల్లన ఓటరు నమోదు శాతం తగ్గిపోయే అవకాశం ఉందని మండల వాసులు అంటున్నారు. ఎన్నికల కమిషన్ ఓటరు నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రయత్నం చేస్తుంటే అధికారులు మాత్రం ఓటరు నమోదు శాతం తగ్గే విధంగా విధులు నిర్వహిస్తున్నారు. ఏది ఏమైన ఈ ఎన్నికలలో ఆయా గ్రామాల్లో గల ఓటర్లకు ఇబ్బందులు తప్పడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. బూత్ ఏర్పాటులో జరిగిన తప్పిదాలపై తహసీల్దారు జగదీశ్వర్‌ను వివరణ కోరగా నిజానికి తప్పిదాలు జరిగాయి కాని ఓటర్లను ఒక గ్రామం నుంచి మరో గ్రా మానికి తీసుకు వెల్లేందుకు వాహనాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.


## కురిసిన వర్షం.. రైతులకు నష్టం

### చేతికొచ్చిన పంట నేలపాలు.. నష్టంపరిహారం అందించాలి



తడిసిన ధాన్యాన్ని వేరే బస్తాల్లో మార్పిడి చేస్తున్న రైతులు

**ధారూర్, మే 9 ప్రభాతవార్త** మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో బుధవారం అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో కూడిన గాలివాన కురిసింది. దీంతో కోతకు వచ్చిన వరిధ్యానం పంట నేలపాలయ్యింది. కోసి నిల్వచేసిన ధ్యాన్యం వర్షానికి తడిసి మద్దయింది. ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువ ఉండడడంతో అటు బోర్లలో నీళ్లు సరిపోక నానా తంటాలు పడి సమయానికి నీరు అందించి పండించిన పంట వర్షానికి తడిసి పోయాయి అని రైతులు వాపోతున్నారు. ప్రారంభంలో పంటలు ఆశాజనకంగా ఉన్నప్పటికి వర్షానికి పంట దెబ్బతిని అశించిన దిగుబడులు వచ్చే అవకాశం లేదని రైతులు దిగులు చెందుతున్నారు. దిగుబడి అనుకున్న స్థాయిలో వస్తే పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీరుతాయని అనుకున్న రైతన్న కలలు కలగానే మిగిలిపోయే అవకాశం ఉంది. కొంత మంది రైతులు భూమి లేకపోయిన కౌలులకు తీసుకుని పెట్టుబడులు పెట్టి పంటలు పండించారు. వర్షం కారణంగా పంట దెవ్వతిని పెట్టిన పెట్టుబడులు చేసిన అప్పులు ఎలా తీర్చాలని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో వర్షానికి దెబ్బతిన్న పంటను పరిశీలించి నష్ట పరిహారం అందించేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో లేక ధాన్యం తడిసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నేలపాలైన వరిపంటను చూపిస్తున్న రైతు

### పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### రైతు వెంకటయ్య గౌడ్, నాగారం

వర్షానికి చేతికొచ్చిన వరిధాన్యం నెలపాలయింది. వేసవిలో ఎండ తీవ్రతకు నీటిమట్టం తగ్గిన చుక్క చుక్క నీరుపెట్టి పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటే ఈదురుగాలితో కూడిన వర్షం పంటలను నేలపాలు చేసింది. దీంతో పెట్టిన పెట్టుబడులు రాక నష్టపోయే అవకాశం ఉంది. ప్రభుత్వం పంట నష్ట పోయిన రైతులను ఆదుకుని వారికి నష్టపరిహారం చెల్లించాలి.

### షాబాద్‌లో నేలరాలిన మామిడిపండ్లు



రాలిపోయిన మామిడి పండ్లను చూపిస్తున్న రైతు రమేష్

**షాబాద్, మే 9, ప్రభాతవార్త :** మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో మామిడితోటల్లో మామిడి కాయలు, పండ్లు రాలి పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోయామని అన్నారు. వ్యవసాయ అధికారులు మామిడి తోటలను పరిశీలించి పంటను అంచన వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎంఎస్ ప్రియాంక శుక్లా



ఎన్నికల నోడల్ అధికారులను, పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల సాదరణ పరిశీలకులు ఎంఎస్ ప్రియాంక శుక్లా,పాల్గొన్న ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 9, ప్రభాతవార్త** మల్కాజ్‌గిరి పార్లమెంట్ (లోకసభ) నియోజకవర్గ ఎన్నికలు ప్రశాంతంగ జరిగేలా ఎన్నికల నోడల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో ఉంటూ కేటాయించిన విధులు సక్రమంగ బాధ్యతాయుతంగ నిర్వహించాలని మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల సాదారణ పరిశీలకురాలు డాక్టర్ ప్రియాంక శుక్లా స్పష్టం చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జరిగిన సమావేశంలో పోలీసు పరిశీలకులు డాక్టర్ రామేశ్వర్‌సింగ్, వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, పోలీసు అధికారులు, ఏఆర్‌ఓలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు. జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికలు 72గంటల కంటే ముందు పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు, ఎన్నికలు స్వేఛ్చా వాతావరణంలో శాంతియుతంగ నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, విఎస్‌టి, అకౌంటింగ్ టీమ్, ఎంఎంసి ఎక్స్పైజ్ సభ్యులు సమర్ధవంతంగ బాధ్యతలు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ రూట్‌లలో ఎన్నికల నిర్వాహణ సామాగ్రిని సంబంధిత సెక్టోరియల్ అధికారులు, ప్రిసైండింగ్ అధికారులు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగ మెటీరియల్ పంపిణీ చేయాలన్నారు. ప్రతిపోలింగ్ కేంద్రంలో సిసి టీవి ఏర్పాటు చేయాలన్నారు. బిఎల్‌ఓలు ఓటరు స్లిప్పులను 100శాతం పంపిణీ చేసేలా చూడాలన్నారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. చల్లటి త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 108అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు, కుర్చీలు, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, వీల్‌చైర్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. 100మీటర్ల దూరం లైన్‌మార్క్ ఉండాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. సెల్‌ఫోన్లు అనుమతించటం జరగదన్నారు. పోలీసు పరిశీలకులు రామేశ్వర్‌సింగ్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపులో పెట్టే బాద్యత పోలీస్ యంత్రాంగంది అని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వ్యయపరిశీలకులు మనోజ్ అలాయిస్ లక్రా మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగ మద్యం, నగదు తరలించే విషయంపై అధికారులు దృష్టి కేంద్రీకరించాలన్నారు. దీనిలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్, జోనల్ కమిషనర్ అభిలాష్, అభినవ్, డిసిపి నిఖిత పంత్, డిసిపి పద్మ, అదనపు కలెక్టర్‌లు అభిషేక్ ఆగస్త్య, విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఏఆర్‌ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులను అభినందించిన డిసిపి, ఎసిపి



కడ్తాల్ పోలీసులను అభినందిస్తున్న డిసిపి నారాయణరెడ్డి, ఎసిపి రంగస్వామి

**కడ్తాల్, మే 9 ప్రభాతవార్త :** మండల పరిధిలో మక్తమాదారం గ్రామ శివారులో గత నెల 29న రాత్రి సమయంలో ఒక వెంచర్‌లో గుర్తు పట్టలేని విధంగా కాలిపోయిన మృతుడి ఆచూకీ విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో కడ్తాల్ సిబ్బంది అత్యంత వేగవంతంగా సాంకేతిక ఆధారాలతో నేరస్తులను పట్టుకుని జైలుకు పంపిన విషయంలో గురువారం శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి,షాద్‌నగర్ ఎసిపి రంగస్వామి, కడ్తాల్ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్, సబ్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్‌రెడ్డిని, కడ్తాల్ పోలీస్ సిబ్బందిని పోలీస్ స్టేషన్‌లో అవార్డులతో సత్కరించి అభినందించారు. శంషాబాద్ డిసిపి, షాద్‌నగర్ ఎసిపి ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్, కడ్తాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా శేఖర్

**కడ్తాల్,మే 9 ప్రభాతవార్త :** నూతన రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కమిటి ఎన్నిక సందర్భంగా పార్టీకి చేస్తున్న నిస్వార్థ సేవను గుర్తించి కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామానికి చెందిన ఈర్లపల్లి శేఖర్‌ను రంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు నియమించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టా త్మకమైన బాధ్యతలు నియమించిన అందుకు చాలా సంతోషకరం. పార్టీకి సేవ చేసే అదృష్టం కల్పించిన మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారికి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్ఞా నేశ్వర్‌కు, పార్టీ పెద్దల కు కృతజ్ఞతలు తెలిపారు. నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ పార్టీ ప్రతిష్టకు, అభివృద్ధికి, గెలుపుకు నిరం తరం కృషి చేస్తానని వారన్నారు.

# ప్రచార రణమే..!



-రేపటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం
-సభలు,సమావేశాలతో హోరెత్తిస్తున్న పార్టీలు
-గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్న నేతలు
-రాజకీయ సమీకరణాల పైనే ప్రత్యేక కసరత్తు
-ఓటర్ల మద్దతును కూడగట్టుకునేందుకు ప్రయత్నాలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త**

మైకుల మోతలు..కార్యకర్తల నినాదాలు.. నాయకుల ప్రసంగాలతో నగరం హోరెత్తుతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థుల తరపున, వారి అగ్రనేతలు, ద్వితీయ శ్రేణి నేతలు సుడిగాలి పర్యటనలు చేశారు. విడుదల వారీగా అభ్యర్థుల గెలుపు కోసం పర్యటనలు చేరస్తూ కార్యకర్తల్లో ఉత్తేజం, ప్రజల నుంచి ఓట్లు రాబట్టే పనిలో నిమగ్నమయ్యారు. అయితే పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో ప్రచారాస్త్రాన్ని ఓటరుకు చేరే వేసే పనిలో నేతలు తలమునకలయ్యారు. గ్రేటర్ జిల్లాల పరిధిలోని మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఒకవైపు పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ.. మరో వైపు వీలైంత త్వరగా ఓటర్లను చేరుకునేందుకు యత్నిస్తున్నారు. ఉదయం ఇతర పార్టీల కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తూ, వారికి కండువా కప్పడం, మధ్యాహ్నం బూత్, గ్రామ, మండల స్థాయి కమిటీలతో ఆత్మీయ సభలు, సమావేశాలు నిర్వహించి, ఎన్నికల్లో గెలుపు కోసం సమాలోచనలు చేయడం, సాయంత్రం ఏడు తర్వాత ముఖ్య అనుచరుల నివాసాలు, గెస్ట్ హౌసులు, ఆఫీసులు, హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, ఫాం హౌస్‌ల్లో గెట్ టు గెదర్ పార్టీలు ఏర్పాటు చేయడం విత్యకృత్యమైంది. కాలనీ, ఆపార్ట్‌మెంట్, గేటెడ్ కమ్యూనిటీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాలు, ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నారు. వివిధ రాకల మాంసాహార వంటకాలతో పాటు ఖరీదైన మద్యం బాటిళ్లను సరఫరా చేస్తున్నారు. ఒకవైపు అభ్యర్థి గెలుపునకు ఏ విధంగా కృషి చేయాలనే అంశంపై చర్చిస్తూనే.. మరోవైపు సుక్క.. ముక్కతో ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.

పోటాపోటీగా నేతలు బస్తీల్లో పర్యటిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం హోరెత్తించారు. ప్రధాన పార్టీల తరపున రాష్ట్ర, జాతీయ నేతలు ప్రచారాల్లో పాల్గొంటున్నారు. తమ పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి పనులు, పథకాలే ఎజెండాగా ప్రచారం కొనసాగిస్తున్నారు. సొంత పార్టీ నేతలతో పాటు ఇతర పార్టీ నేతలను కలుపుకుని ఎలాగైనా గెలిచేందుకు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు సర్వశక్తులను ఒడ్డుతున్నారు. ఉన్న పదమూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ఓటర్ల మద్దతును కూడగట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**పగలు ప్రచారం..రాత్రి మంతనాలు..!**

ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పగటి వేళ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ రాత్రి వేళ రహస్య మంతనాలు కొనసాగిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకునే దిశగా

-(మిగతా 2వ పేజీలో)..

# కెపిహెచ్‌బి కాలనీలో భారీగా నోట్ల కట్టలు పట్టివేత..

## -రూ. 53 లక్షలు పట్టుకున్న కెపిహెచ్‌బి కాలనీ, సైబరాబాద్ ఎస్‌ఒటి పోలీసులు..

**కెపిహెచ్‌బి కాలనీ, మే 9, ప్రభాతవార్త**

కెపిహెచ్‌బి కాలనీలో వాహనాలు తనిఖీ చేస్తుండగా భారీగా నోట్ల కట్టలు పట్టుబడ్డాయి. దాదాపు రూ. 53లక్షల 35వేల 700 రూపాయలను కెపిహెచ్‌బి కాలనీ, సైబరాబాద్ ఎస్‌ఓటి పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు, సైబరాబాద్ ఎస్‌ఓటి పోలీసులు సంయుక్తంగా కూకట్‌పల్లిలోని వసంత్‌నగర్ బస్‌స్టాప్ వద్ద వాహనా లను తనిఖీ చేస్తున్నారు. అను మానస్పదంగా రెండు హీరో ప్యాషన్ ప్రో బైక్‌లు టీఎస్ 08 ఎఫ్‌వై 5401, టీఎస్ 08 ఎఫ్‌వై 540 2పై వచ్చిన వ్యక్తులను పట్టుకుని వారిని సోదా చేయగా అందులో ఒకరి వద్ద గల బ్లాక్ కలర్ కాలేజీ బ్యాగ్‌లో దాదాపు రూ.53,35,700 లభ్యమయ్యాయి. నిందితులతో పాటు రెండు బైకులను, నగదు ను స్వాధీనం చేసుకున్నారు. కాగా దొరికిన డబ్బు పోలీసులు హవాలా డబ్బుగా అనుమానిస్తున్నారు. గౌరీ శంకర్ రియల్ ఎస్టేట్ సంస్థలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న నాగ రాజు, అకౌంటెంట్‌గా పనిచే స్తున్న ముసల నాయుడు అనే ఇద్దరు వ్యక్తులు వారి యజమాని గౌరీ శంక ర్ ఆదేశాల మేరకు బహదూ ర్‌పురాలో ఒక వ్యక్తి నుండి రూ. 53,35,700 మొత్తన్ని తీసుకుని కూక ట్‌పల్లిలోని వసంత్‌నగర్‌లో గౌరీ శంకర్ రియల్ ఎస్టేట్‌కు చేరవేస్తున్న క్రమంలో పోలీసులు ఆ డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వేర్వేరు బైక్‌లను ఉపయోగిస్తూ, ఎవరికీ అనుమానం రాకుండా కాలేజ్ విద్యార్థులు ఉపయోగించే షోల్డర్ బ్యాగ్‌లో డబ్బు ను అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

# గీత దాటితే వేటే...

☛కొరడా ఝుళిపిస్తున్న ఇసి
☛నేతలకు సహకరించే ఉద్యోగులపై ఫోకస్
☛సీ విజిల్ యాప్‌కు పెరుగుతున్న ఫిర్యాదులు
☛సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి

**హైదరాబాద్, మే 9,ప్రభాతవార్త:**

ఎన్నికల నియమావళిని ఎంత పకడ్బందీగా తయారు చేసి అమలు చేస్తున్నా..ఎన్నికల ఖర్చును నియంత్రిచి ఓటర్లను ప్రలోభ పెట్టి లబ్ది పొందాలని చూస్తున్న వారికి అడ్డుకట్ట వేయాలనుకుంటున్నా ప్రతి ఎన్నికలకు డబ్బు విచ్చలవిడిగా చేతుల మారడం పెరుగుతూనే ఉంది. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలకు కోట్ల రూపాయలు నీళ్లలా పారడం చూస్తూనే ఉన్నాము. ఈసారి ఎన్నికల కమీ షన్ నియమావళి అమలులో అక్రమాలకు అడ్డుక ట్ట వేయడంలో కొంచెం కఠినంగానే వ్యవహరిస్తుంది. సీవిజిల్ యాప్‌తో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకుని చర్యలు చేపట్టేందుకు నడుం కట్టింది. అయినా రాజకీయ నాయకులు నిబం ధనలకు నీళ్లు వదిలి దొడ్డిదారిన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. నగరంలో ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేసే దిశగా అధికారయంత్రాంగం చర్యలు చేపడుతుంది. నిబంధనలను ఉల్లంఘించే వారిపై కొరఢా ఝుళిపిస్తుంది. ప్రభుత్వ ఉదో ్యగులు నేతలకు సహ కరిసున్నారనే ఫిర్యాదులు కూడా సీవిజిల్ యా ప్‌కు అందుతుండటంతో వారిపైనా దృష్టి సారిం చారు. ఫిర్యాదులు అందిన ప్రాంతాల్లోకి ప్రత్యేక బృందాలను పంపి విచారణ జరిపిస్తున్నారు. విచారణలో నిజమని తేలితే కఠిన చర్యలకు వెనకాడేది లేదని అధికారులు తెలుపుతున్నారు. తాజాగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్‌లో నిర్వహించిన ఓదావత్‌కు జిహెచ్ ఎంసి ఇంజనీర్లు హాజరైన ఉదంతంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో సుమారు 10 మంది అధికారులకు మెమో జారీ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి



వచ్చింది. గతనెలలో బిఆర్ఎస్‌కు మద్దతుగా జరిగిన వేడుకకు జిహెచ్ఎంసి ఇంజనీర్లు పాల్గొన్నారని ఫిర్యాదు వెల్లింది. దీంతో ఆయన తగు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి కి ఆదేశాలు ఆచ్చారు. దీంతో డిఈవో వారికి మెమోలు అందజేశారు.

**కదలికలపైనా ఫోకస్..**

అలాగే గ్రేటర్‌లోని ప్రధాన కూడళ్ల వద్ద అభ్యర్థుల నివాసప్రాంతాల సమీపంలో నిఘా మరింత పటిష్టం చేశారు. అనుమానిత వాహనాలను, డబ్బులను స్వాధీనం చేసుకుని సీజర్ కమిటీకి అప్పగించి విచారణ జరిపి ఆధారాలను సమర్పించిన తర్వాత నగదును విడుదల చేస్తున్నారు. హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, కరపత్రాలు, ఇతర ప్రచార సాధనాలతోపాటు సోషల్ మీడియాపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రచార వ్యయాన్ని క్రాస్ చెక్ ద్వారా లెక్కిస్తూ రాజకీయ పార్టీల్లో వణుకు పుట్టిస్తున్నారు. దీంతో గతంలో మాదిరిగా విచ్చలవిడిగా ప్రచారం చేయడానికి రాజకీయ పార్టీలు జంకుతున్నాయి. ఓవైపు ఎన్నికల కమీష న్ కఠినంగా వ్యవహరిస్తుండడం, మరోవైపు ఎన్నికల ప్రచారానికి ఒక్కరోజే ముగిలి ఉండటంతో రాజకీయ పార్టీ లు, అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే దెలా అంటూ తలలు పట్టుకుంటున్నారు. స్వల్ప వ్యవధిలో ఓటర్లను చేరుకునే మార్గాలను అన్వేషిస్తూ పరుగులు పెడుతున్నారు. మొత్తం గా ఎన్నికల కమీషన్ చర్యలతో ఎన్నికల వాతావరణమే కనిపించడం లేదని..గతంలో ప్రచారం హోరెత్తేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి కఠిన నిర్ణయాలతో ఎన్నికల నియమా వళికి కచ్చితంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల వేళ పకడ్బందీ ఏర్పాట్లు

-పోలీసుల డేగ కళ్ళు
-5వేల మంది పోలీసు బలగాలు,
12 కంపెనీల కేంద్ర బలగాలతో గస్తీ
-రాచకొండ సిపి వివరణ
-రౌడీ షీటర్లపై చర్యలు

**హైదరాబాద్, మే9, ప్రభాతవార్త:**

రానున్న లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకూ, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు ఆస్కారం ఇవ్వకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా నగర పోలీసులు భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంఘవిద్రోహ శక్తులను, అల్లరి మూకలను, పాత నేరస్థులను కట్టడి చేసేందుకు పోలీసు యంత్రాంగం కార్యాచరణ రూపొందించింది. రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఐదు లోక్‌సభ నియోజక వర్గాలు ఉండగా, పోలీసులూ, కేంద్ర సాయుధ బలగాలు కలిపి ఆరు వేల మందికి పైగా ఎన్నికల విధుల్లో పాల్గొనున్నారు. ఈ మేరకు కొందరు అసాంఘిక శక్తులు రెచ్చిపోయి ఎటువంటి అరాచకాలూ చేయనీయకుండా



నిఘా పెంచి వారిపై అన్ని కోణాల్లోనూ దృష్టి సారిస్తున్నారు. ప్రజలు ప్రశాంతంగా ఓటింగ్ వేసేలా తగు భద్రతా చర్యలు తీసుకునే దిశగా పోలీసులు సమాయత్తమవుతున్నారు.

**భద్రతా చర్యలపై రాచకొండ సీపీ:**

భద్రతా ప్రణాళికల్లో భాగంగా లోక్ సభ నియోజక వర్గాల్లో విస్తరించిన కమీషనరేట్ పరిధిలోని ఓటింగ్ కేంద్రాల్లో పోలింగ్ నుంచీ ఓట్ల లెక్కింపు వరకూ బందోబస్తు పటిష్టం చేస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమీషనర్ తరుణ్ జోషి స్పష్టం చేశారు. ఎన్నికల విధులపై అన్ని ర్యాంకుల పోలీసు అధికారులకూ కలిపి 20 శిక్షణ సదస్సులు నిర్వహించామని, 5వేల మంది పోలీసు బలగాలతో పాటు, 12 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు, శిక్షణలోని కానిస్టేబుళ్ళు, ఎస్సైలు బందోబస్తులో ఉంటారన్నారు. పోలింగ్ రోజు పెట్రోలింగ్ పోలీసులు, రూట్ మొబైల్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, బ్లూ కోల్ట్స్ బృందాలు ఎటువంటి ఘర్షణలూ జరక్కుండా ముందు జాగ్రత్తగా విధుల్లో ఉంటారని తెలిపారు. లైసెన్స్ ఉన్న ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతో పాటూ రౌడీ షీటర్లను బైండోవర్ చేశామని,

-(మిగతా 2వ పేజీలో)..



సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జన జాతర సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న రాహుల్ గాంధీ

# ఘనంగా ప్రారంభమైన అష్టలక్ష్మి బ్రహ్మోత్సవాలు

**ఎల్.బి.నగర్, మే 9 ప్రభాతవార్త:**

అష్టలక్ష్మీ దేవాలయం 28వ వార్షిక బ్రహ్మోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో వారం రోజుల పా టు జరగనున్న బ్రహ్మోత్స వాలలో భాగంగా గురువారం స్వ స్తివాచనం, శ్రీవిష్వ క్సే నారా ధన, పుణ్యా హ వాచనం, ఋత్వి గ్వరణం, మృత్సం గ్రహణము, అంకు రార్పణ, ధ్వజపటా ధివాసం, హోమం, హారతి, మంత్ర పు ష్పం, తీర్థప్రసాద గోష్ఠి, తిరుచ్చి పల్ల కిసేవ తదితర కార్య క్రమాలు దేవాల యం ప్రధాన అర్చ కుడు రాఘవాచార్యుల నే తృత్వం లో భకి ్తశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సోమా సురే ష్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, ప్ర ధాన కార్యదర్శి గంప జగ న్, కోశాధికారి ఆయిత అంజయ్య గుప్త, మాజీ చైర్మన్ మ్యాడం సుధాకర్ గుప్తా, కన్వీనర్ బొ గ్గారపు రవీందర్, అడ్వైజర్ అరుణ్‌కు మార్, దచేపల్లి శ్రీని వాస్, ఉమాప తి, శ్రీధర్ తమ్మన, గౌరీశంకర్, కమిటీ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా సామిడి చరణ్‌రెడ్డి

**సరూర్‌నగర్, మే 9 ప్రభాతవార్త:**

తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్య దర్శిగా మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పే ట్ మున్సి పల్ కార్పొరేషన్‌కు చెందిన యువ జన నాయకుడు సామిడి చరణ్‌రెడ్డి నియమి తులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి తన కార్య వర్గంలో చరణ్‌రెడ్డికి చోటు కల్పిస్తూ కార్య దర్శిగా నియమించి ఉత్తర్వులు జారీ చేశా రు. ఈ ఉత్తర్వులను స్వయంగా ఆయన చరణ్‌రెడ్డికి అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రె స్ అధికారంలోకి రాక ముందు బిఆర్ఎస్ పాలనలో మీర్‌పేట్ మున్సి పల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్‌కు కష్టకాలం ఉన్న సమయంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి కుమారుడైన చరణ్‌రెడ్డి రాజకీయ ఆరంగ్రేటం చేసిన కొద్ది కాలంలోనే చురుకుగా పార్టీ కార్యక్ర మాల్లో పాల్గ ొంటున్నారు. అయితే ఆయన సేవలు రాష్ట్ర యూత్ కాంగ్రెస్‌కు అవసరమని భావించిన శివసేనారెడ్డి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించారు. ఈ సందర్భంగా చరణ్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్దేశించిన కార్యక్రమాల విజయంతానికి కృషి చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

## దళిత నేత గుడ్ల శ్రీనివాస్‌కు పలువురి పరామర్శ

**సరూర్‌నగర్, మే 9 ప్రభాతవార్త:** మాతృ వియోగంలో ఉన్న బడంగ్‌పేట్‌కు చెందిన మహేశ్వ రం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు, దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్‌ను రాజకీయాలకతీతంగా వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల సంఘాలు, యువజ న, మహిళా సంఘాల వారు, ప్రజా సంఘాల నేతలు పరామర్శించారు. బడంగ్‌పేట్‌లోని గౌర రాములమ్మ, మల్లేష్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన దశదిన కర్మకు హాజరైన వారు గుడ్ల శ్రీనివాస్ మాతృమూర్తి గుడ్ల దానమ్మ చిత్రపటానికి నివాళులర్పించి శ్రీనివాస్‌ను పరామర్శించారు. బడంగ్‌పేట్ మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సి ంహారెడ్డి, మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, భీమిడి జంగారెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, కర్రె బల్వంత్, రొడ్డ ధన్‌రాజ్, గట్టు బాలకృష్ణ, అమృతానాయుడు, పెద్దబావి మహేందర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నేతలు బొర్ర రవి, తిమ్మని గిరీష్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, ప్రజా సంఘాలకు చెందిన ఇందిర తదితరులతో పాటు మహిళా సంఘాలు, యువజన సంఘాల వారు పరామర్శించారు.

## సీనియర్ బిఆర్ఎస్ నేత గడియాల కృష్ణ కాంగ్రెస్‌లో చేరిక

**సరూర్‌నగర్, మే 9 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సి పల్ కార్పొరేషన్‌లో లెనిన్‌నగర్‌కు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు గడియాల కృష్ణ కాం గ్రెస్ లో చేరారు. గతంలో సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా ఉన్న కృష్ణకు గతంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి చాలా కృషి చేసిన పేరుంది. అయితే 2019లో బిఆర్ఎస్‌లో చేరిన ఆయన అప్పటి నుండి ఆ పార్టీ నేతగా కొనసాగుతున్నారు. అయితే ఎట్టకేలకు ఆ పార్టీని వీడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సి ంహారెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. మంద మల్లమ్మ చౌరస్తాలోని డిసిసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి బంగారు సత్యనారాయణ, పల్లె జంగయ్యగౌడ్, కీసర యాదిరెడ్డి, దాసరి యాదయ్య, ఏడుదొడ్ల సురేందర్‌రెడ్డి తదితరుల సమక్షంలో చేరిన ఆయనకు చల్లా నర్సి ంహారెడ్డి కాంగ్రెస్ కండువా వేసి ఆహ్వానించారు.

# పదేళ్ల కిందట ఇచ్చిన హామీలే బిజెపి నెరవేర్చలేదు

## -మాజీ మంత్రి కెటిఆర్



సమ్మేళనంలో మాట్లాడుతున్న కేటీఆర్

**కంటోన్మెంట్, మే 9 ప్రభాతవార్త:**

పదేళ్ల కింద మోదీ ఇచ్చిన హామీలేవి అమలు కాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హామీలు అమలు చేయకుండా యావత్ దేశం చెవిలో పువ్వులు పెట్టారని ఎద్దేవ చేశారు. ఇది వరకు ఇచ్చిన హామీలకే గ్యారెంటీ లేదు కాబట్టి ఇప్పుడు చెప్పే మాటలకు ఏం గ్యారెంటీ ఉంటుందని ప్రశ్నించారు. కంటోన్మెంట్‌లోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్రూడాయిల్ ధర తగ్గినా మోదీ మాత్రం పెట్రోల్ ధరలు తగ్గించకుండా దబుల్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి రూ. 30 లక్షల కోట్లు ప్రజల నుంచి వసూల్ చేశారని ధ్వజమెత్తారు. అలా వసూల్ చేసిన దాంట్లోంచే రూ. 14.5 లక్షల కోట్లు అంబానీ, అదానీల రుణాలను మాఫీ చేశారని తేల్చిచెప్పారు. తన మాటలు నిజం కాదని బీజేపీ నేతలు చెబితే తాను రాజీనామకు సిద్ధమని సవాల్ విసిరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపుతోందని ఫైరయ్యారు. కులం, మతం ఆధారంగా ఓటేయొద్దని కోరారు.కామట్టి తెలంగాణ కోసం తెగించే కొట్లాడే బీఆర్ఎస్‌కె మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నతో పాటు మాజీమంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడి, రావుల శ్రీధర్ రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ, శ్యాంకుమార్, లోక్‌నాథ్, ఆకుల రూపా, టీఎస్ శ్రీనివాస్, ఆకుల హరి ఇతర నేతలు పాల్గొన్నారు.

# ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

-పోలింగ్ ప్రక్రియలు చివరి 72గంటలు చాలా కీలకం
-హైదరాబాద్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ శ్రీవిద్య




సమావేశంలో మాట్లాడుతున్న అబ్జర్వర్ శ్రీవిద్య, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు

**హైదరాబాద్, మే 9,ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో చివర 72గంలు చాలా కీలకమైనవని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా నిర్వహించాలని హైదరాబాద్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ పిఐ శ్రీవిద్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏఆర్‌వో, ఏసిపి,నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలల్లో కనీస మౌలిక వసతులు ఫర్నిచర్ ,త్రాగు నీరు ,కరెంట్, టాయిలెట్స్, షామియానా ,కూలర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బందికి భోజ ఏర్పాట్లు చేయాలన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ కచ్చితంగా అనుసరించాలని పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మే 11న సాయంత్రం నుంచి మే 13 సాయంత్రం 6గంటల వరకు ఎలాంటి రాజకీయ ప్రచారం ,పాదయాత్రలు జరగకుండా చూడాలన్నారు, అలాగే ప్రచార సామాగ్రి సీజ్ చేయాలని, మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. అలాగే ఈవిఎం మెషిన్లను పోలింగ్ కేంద్రాలకు తీసువెళ్లే వాహనాల పరిస్థితిని (కండిషన్) ముందుగానే సెక్టోరల్ అధికారులు పరిశీలించాలన్నారు. పోలింగ్ రోజుల పోలింగ్ కేంద్రానికి 200మీటర్ల వరకు ఎవరు కూడా గుమికూడ వద్దని, 100మీటర్ల లోపు నిలబడకుండా ఏఆర్‌వోలు పోలీస్ అధికారులు చూడాలని అన్నారు.

అలాగే పోలింగ్ కేంద్రాలల్లో గుర్తింపు కార్డులు లేకుండా అను మతించవద్దని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి స్నేహా మెహ్రా, డిఆర్‌వో వెంకటాచారి, ఏఆర్‌వోలు ,ఏసిపిలు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభకు ట్రాఫిక్ ఆంక్షలు




## భారీగా తరలిరానున్న బిజెపి కేడర్

**హైదరాబాద్, మే9, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా, నగరానికి విచ్చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం నగరంలోని రోడ్ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. లాల్‌బహద్దూర్ స్టేడియంలో ప్రధాని బహిరంగ సభ జరగనున్న కారణంగా, ఎల్బీ స్టేడియం పరిసరాల్లో సాయంత్రం 4:00 గంటల నుంచి రాత్రి 8:00 వరకూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని పోలీసులకు సహకరించాలని సూచించారు. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్, షాపర్స్‌స్టాప్ రోడ్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, గ్రీన్ ల్యాండ్స్, మోనప్ప ఐల్యాండ్ జంక్షన్, రాజ్‌భవన్ రోడ్, పొట్టి శ్రీరాములు ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి జంక్షన్, రవీంద్రభారతి, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జంక్షన్ వరకూ రోడ్ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. కాగా నాంపల్లి, బషీర్ బాగ్, బీజేఆర్ స్టాట్యూ, ఎస్‌బీఐ గన్‌ఫౌండ్రీ, జీపీఓ ఆబిడ్స్ రోడ్ సర్కిల్, నాంపల్లి స్టేషన్ రోడ్డు, సుజాతా స్కూల్ జంక్షన్, లిబర్టీ రోడ్, హిమాయత్ నగర్, అసెంబ్లీ, ఎంజే మార్కెట్, హైదర గూడా ప్రాంతాల వద్ద వాహనాల దిశలను మళ్ళించనున్నారు.


ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**మర్పల్లి మే 9 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామానికి చెందిన కోటపల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో వృతి చెందగా అట్టి విషయం తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ జిల్లా గ్రంథాలయ మాజి చైర్మెన్ సనగారి కొండల్‌రెడ్డి ఎల్లమ్మ అంత్యక్రియలకు 5వేల రూపాయలు పంపగా స్థానిక ఎంపిటీసీస్వప్నసురేస్,గ్రామస్తులతో కలసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబసహ్యులను పరామర్శించి 5వేల పూపాలను వారికి అందించారు.

## పునర్జన్మనిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీలు

**రక్తదానం చేసి ప్రాణం పోయండి : మెగావత్ పాండు నాయక్**

**నందిగామ, మే 9 ప్రభాతవార్త** అత్యవసర ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రాణం పోయడానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు ఎంతో ఉపయోగపడుతూ మానవత్వాన్ని చాటుకుంటున్నాయని నందిగామ మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గవర్నర్ అవార్డు గ్రహీత మాజీ వైస్ ఎంపిపి ఎం పాండునాయక్ అభిప్రాయపడ్డారు. ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ రెడ్ క్రాస్ సొసైటీ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. రక్తదానం మహాదానమని.. మనం ఇచ్చిన రక్తం ఎంతో మంది అభాగ్యుల అనాథల ప్రాణాలను నిలబెడుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. రక్తదానం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతోపాటు మరొకరికి ఆయువునిస్తుందని చెప్పారు. ఆరోగ్యవంతమైన యువతీ యవకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## నిరుపేదలను ఆదుకోవడంలో ఉన్న తృప్తి మరేందులో లేదు : నారాయణరెడ్డి


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్,మే 9, ప్రభాతవార్త :** నిరుపేదలను ఆదుకోవడంలో ఉన్న తృప్తి మరేందులోలేదని పెద్దేముల్ సొసైటి డైరెక్టర్ సాయిని నారాయన్‌రెడ్డి అన్నారు.పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన వడ్డె మొగులయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతు మూడు రోజుల క్రితం మృతి చెందాడు.గురువారం ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఎస్.నారాయన్‌రెడ్డి మృతుడి బార్యకు తనవంతు సహాయంగా రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానిలో కొంత పేదలకు సహాయం చేయాలని, అందులో కలిగే తృప్తి మరేందులోలేదని అన్నారు. నిరుపేదలకు అండగా ఉంటు వారికి సేవచేయడం అదృష్టంగా బావిస్తున్నాని, అందుకు ప్రజాసేవకే తన జీవితం అంకితమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిని శ్రీనివాస్‌రెడ్డి, యండి.మైపూస్, హర్షవర్ధన్‌రెడ్డి, మంగలి పాండు, పీటర్ యాదప్ప, రాములు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**మరో ఇద్దరికి తీవ్రగాయాలు**

**శామీర్‌పేట, మే 9, ప్రభాతవార్త** తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనటంతో ఒకరు మృతిచెందగ, మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం మహారాష్ట్రకు చెందిన రవి (26)తో పాటు మరో ఇద్దరు గణేశ్, సగాయ్‌లు కలిసి హైదరాబాద్‌కు బతుకుదెరువు కోసం వచ్చిపాల్ సీలింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజు మాదిరిగానే నగరం నుంచి తుర్కపల్లి వైపు రాజీవ్‌రహదారిపై బైక్‌పై వస్తుండగ మార్గమధ్యంలో విమలా ఫీడ్ సమీపంలో వెనక నుంచి ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొన్నట్లు తెలిపారు. దీంతో ఈ రోడ్డు ప్రమాదంలో రవి అనే వ్యక్తి అక్కడిక్కకడే మృతిచెందినట్లు, ఇద్దరికి తీవ్రగాయాలు కావటంతో హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలిం చినట్లు తెలిపారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గొంగలూరులో వ్యవసాయంపై అవగాహన సదస్సు

**పుల్కల్, మే 9, ప్రభాతవార్త:** మండలంలోని గొంగలూరులో గురువారం రైతువేదికలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లో న్యాయ అవగాహన సదస్సును జోగిపేట కోర్టు న్యాయమూర్తి శాలిని ఆధ్వర్యంలో సాగు నీటికి సంబంధించిన, విత్తన చట్టం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా న్యాయమూర్తి శాలిని మాట్లాడుతూ దేశంలో పెరిగిన వ్యవసాయ ఉత్పత్తి దృష్ట్యా ఉద్యాన వన పంటలతో సహా వ్యవసాయ అవసరాలకు విక్రయించాల్సిన విత్తనాల జ్ఞానేతను నియంత్రించడం అవసరమని, అందుకు కేంద్ర ప్రభుత్వం 1966లో విత్తనాల చట్టం అమలులోకి తెచ్చిందన్నారు. తెలంగాణ భూమి హక్కులు, పట్టేదారు పాసుపుస్తకం చట్టం 2020లో అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ అసైన్డ్ భూముల చట్టం, రైతు భీమా పథకం, తెలంగాణ సర్వే, సరిహద్దుల యాక్ట్, పంటల భీమా, పురుగు మందుల చట్టం గురించి అవగాహన కల్పించారు.

## ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించిన కేంద్రబలగాలు, పోలీసులు

**చేర్యాల, మే 9, ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికల సందర్బంగా చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట మండలాల్లో సిఐ శ్రీను, చేర్యాల ఎస్సై దామోదర్, కొమురవెల్లి ఎస్సై నాగరాజు, మద్దూరు ఎస్సై యూనస్ అహ్మద్ అలీ, పోలీస్ సిబ్బందితోపాటు కేంద్ర బలగాలతో కలిసి సర్కిల్ పరిధిలోని చేర్యాల పట్టణం, ఆకునూరు, కొండాపూర్ గ్రామాలల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ శ్రీను మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధంలాంటిదని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసుకునేందుకు పూర్తి భద్రతను కల్పిస్తున్నామని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవా లని సూచించారు. ఓటర్లకు ఆత్మ విశ్వాసం పెంచేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కేంద్ర బలగాలతో కవాతు

**సిద్దిపేట రూరల్, మే 9, ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా గురువారం వన్ టౌన్ సీఐ లక్ష్మీబాబు, ఎస్ఐ నర్సింగరావు, పోలీసు సిబ్బంది, కేంద్రబలగాలతో సిద్దిపేట పట్టణంలో కవాత్ నిర్వహించారు. పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయం నుంచి ప్రధాన వీధులగుండా అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును విని యోగించుకోవాలన సీఐ సూచించారు.అలాగే టూ టౌన్ సీఐ ఉపేందర్, పోలీసు సిబ్బంది కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అలాగే త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ అధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాత్ నిర్వహించారు. రంగదాంపల్లిచౌరస్తా నుంచి మైత్రివనం, బిజెఅర్ చౌరస్తా, పొన్నాల వై జంక్షన్ తదితర ప్రాంతాలలో ఫ్లాగ్ మార్స్ నిర్వహించారు.

# మూడోసారి మోదీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయం

## విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు విశ్వజిత్‌రెడ్డి

**వికారాబాద్,మే 9, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కి చేవెళ్ల ప్రజల సంపూర్ణ ఆశీర్వాదాలు ఉన్నాయని, మరో సారి నరేంద్రమోడీ ప్రధాని అవ్వడం ఖాయమని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు కొండా విశ్వజిత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఆయన వికారాబాద్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా బిజెపి ప్రభంజనం కనిపిస్తోందని అన్నారు. చేవెళ్ల ప్రజలు అంతా భారతీయ జనతా పార్టీకి మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. మే 13 జరగనున్న చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల ఓట్ల మెజార్టీతో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఘన విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. మచ్చ లేని నాయకుడైన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల ప్రాంత సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉందని, అలాంటి నాయకుడైతేనే ప్రజల కష్టాలు తీరుస్తాడని విశ్వజిత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భుజంగ్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు కొండా విశ్వజిత్ రెడ్డి

### బీజేపీలో చేరి అత్వెల్లి గ్రామ యువకులు

వికారాబాద్ మండలం అత్వెల్లి గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన యువకులు గురువారం బీజేపీలో చేరారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, రాజస్థాన్ ఎమ్మెల్యే ఛగన్ సింగ్‌రాజ్ పురోహిత్,చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు కొండా విశ్వజిత్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి బీజేపీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఊరడి మహేందర్, మనోహర్, రవీందర్‌రెడ్డి, సోమిరెడ్డి, విజయ్, లాలయ్య, సంగప్ప, బుచ్చలింగం, సంఘమేష్, అనందం, భాస్కర్, శ్రీశైలం, సాయికుమార్, మహేష్ లతో పాటు దాదాపు 70 మంది యువకులు బీజేపీ లో చేరారు.

### పరిగి పట్టణంలో...

**పరిగి,మే 9, ప్రభాతవార్త:** మన దేశ గౌరవం ప్రపంచస్థాయిలో మరింత పెరగాలంటే ప్రధానిగా మోదీ మూడోసారి గెలవాలని చేవెళ్ల బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగి పట్టణంలోని కొప్పుల శారద గార్డెన్‌లో బిజెపి ఎస్టి మోర్చా సమావేశం నిర్వ హించారు. ఆ సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లా డుతూ తప్పుడు ప్రచారాలతో ఎప్పటికి విజయం సాధించలేరని కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచారని ఆయన గుర్తు చేశారు.


బీజేపీలో చేరిన అత్వెల్లి గ్రామం యువకులు

## ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

**మల్కాజ్‌గిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 9, ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగ పూర్తి చేయాలని అధికారులకు మల్కాజ్‌గిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్ సూచించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో ఎన్నికలపై మల్కాజ్‌గిరి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజవర్గాల ఏఆర్‌ఓలకు ఎన్నికల నిర్వాహణకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వాహణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగ జరిగేలా ఏఆర్‌ఓలు బాధ్యతాయుతంగ పనిచేయాలన్నారు. గతంలో ఎంపి ఎన్నికలు జరిగిన విధంగ నిర్వహించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఓటరు స్లిప్పులను 100శాతం పంపిణీ జరిగేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సరైన వసతులు ఉండేలా చూడాలని అన్నారు. ఏఆర్‌ఓలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కల్గకుండ చూడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, ఏఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**మద్యంతో పాటు కారు స్వాధీనం**

**శామీర్‌పేట, మే 9, ప్రభాతవార్త** తూంకుంట-మందాయిపల్లి చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగ ఒక కారులో అక్రమంగ మద్యంను తరలిస్తుండగ పట్టుకున్నట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనాలను పోలీసులు తనిఖీలు చేశారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఒక కారులో కెనక్‌అవుట్ (650ఎంఎల్), 12బాటిల్స్, గూడ్‌డే (180ఎంఎల్) 32 బాటిల్స్, ఆఫీసర్ చాయిస్ (90ఎంఎల్) 20బాటిల్స్ మొత్తం 15.36లీటర్ల మద్యంను కారులో తరలిస్తుండగ పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. కారులో ఇద్దరు వ్యక్తులు ఉండగ విచారించగ అల్లంకి సుమన్‌గౌడ్, పుదారి రేమశ్‌లు అని తెలిపారు. తూంకుంటలోని మారుతి వైన్ మార్ట్ నుంచి మద్యం కొనుగోలు చేసి తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మోతాదుకు మించి మద్యం ఉన్నందున వారిని విచారించగ వారి వద్ద ఎటువంటి అనుమతులు, లైసన్స్ లేవని అన్నారు. వెంటనే వారి వద్ద దొరికిన మద్యంను, కారును స్వాధీనం చేసుకున్నట్లు, ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకోవటం జరిగిందన్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జన జాతర సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు


జన జాతర సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**కొల్చారం, మే 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో నిర్వహిస్తున్న జన జాతర సభకు వేలాదిగా పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ముందుగా బస్టాండ్ కూడలిలో పెద్దఎత్తున టపాసులు కాల్చి భారీ కాన్వాయితో మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో బహిరంగ సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ జన జాతర సభకు రాహుల్ గాంధీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవన్నగారి శేఖర్, పోతిరెడ్డిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గుమ్మడిదల మండలం నుంచి...

**గుమ్మడిదల, మే 9 ప్రభాతవార్త:** మండలంలోని అన్నారం, దోమడుగు, బొంతపల్లి, వీరన్నగూడెం, గుమ్మడిదల, మంబాపూర్, నల్లవల్లి, కొత్తపల్లి, నాగిరెడ్డిగూడెం, అనంతారం, కానుకుంట, రాంరెడ్డిబాయి తదితర గ్రామాల నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో జరగనున్న రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభకు గురువారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలువురు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



రాహుల్ గాంధీ బహిరంగ సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## పశువుల రక్షణకు కంచె వేసుకోవాలి

**ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు**


రైతులతో మాట్లాడుతున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు

**చేర్యాల (దూల్మిట్ట), మే 9,ప్రభాతవార్త :** దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో లేగదూడపై గుర్తు తెలియని జంతువు మంగళవారం రాత్రి దాడి చేయడంతో బుధవారం మృతి చెందింది. గురువారం విషయం తెలుసుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఘటన స్థలానికి చేరుకుని రైతు జ్ఞాన మైన శ్రీనివాస్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం దాడి చేసిన జంతువు ఆనవాళ్లను సేకరిస్తున్నట్లు ఫారెస్ట్ ఆఫీసర్ తెలిపారు. రైతులు పశువులను వ్యవసాయ బావుల వద్ద కాకుండా ఇంటి వద్ద కట్టేసి ఉంచుకోవాలని, లేని సందర్భంలో వాటికి రక్షణగా కంచె, గుడిసెలాంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రాంతం అంతా అటవి ప్రాంతం కాదని కొన్ని సందర్భాల్లో జంతువులు దారి తప్పి వస్తుంటాయనీ, పశువు లను కాపాడుకోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే


జొన్నల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, మే 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి జొన్నలు తెచ్చే రైతుల నుంచి వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకు లకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులను ఎమ్మెల్యే కేంద్రం పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు వినోద్‌పాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, కేంద్రం అధికారి స్వప్న, రైతులు పాల్గొన్నారు.



## బొంరాస్‌పేట్‌లో ఈదురు గాలు.. పంటనష్టం

**బొంరాస్‌పేట్, మే 9, ప్రభాతవార్త:** బొంరాస్‌పేట్ బుధవారం రాత్రి విచిన ఈదురు గాలులతో రైతులకు అపార నష్టం జరిగింది. మండలకేంద్రంలో పలు గ్రామాల్లో నేలరాలిన మామిడికాయలు, నెలకొరిగిన చెట్లు, వరి పంటలు, తెగిన విద్యుత్ వైర్లు, గాలికి ఎగిరిన రేకులతో అనే మంది ప్రజలు నష్టపోయ్యారు. నష్టపోయిన రైలు, ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

**షాబాద్, మే 9, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కొమరబండ గ్రామస్థులు అన్నారు. మండల పరిధిలోని కొమరబండ గ్రామానికి చెందిన 10వ తరగతి పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. గ్రామానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు గంధం రమేష్, ఉమ్మెంతాల రమేష్, నాగమణి శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నిబంధనలు అతిక్రమించి వైన్స్‌లో అమ్మకాలు

**కేసులు నమోదు చేసిన పోలీసులు**

**శామీర్‌పేట, మే 9, ప్రభాతవార్త** నిబంధనలకు విరుద్ధంగ ఉదయం 8.30 గంటలకే మారుతి వైన్ మార్ట్ వెనకాల షెటర్ తెరిచి కస్టమర్స్‌కు మద్యంను వైన్స్‌లో పనిచేసే సిబ్బంది అమ్ముతున్నారన్న సమాచారంతో వెంటనే పోలీసులు వెళ్లి మద్యం అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్నట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. గురువారం ఉదయం 8.30గంటల సమయంలో తూంకుంటలోని మారుతి వైన్ మార్ట్ ఉదయం 8.30గంటలకే మద్యం అమ్ముతున్నారన్న సమాచారంతో పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. అయితే వైన్స్‌లో పనిచేసే సిబ్బందిని అని తెలిపినట్లు వైన్స్ సూపర్‌వైజర్ ఆదేశాలతోనే రెగ్యులర్ టైమ్ కంటే ముందుగానే వైన్స్‌తెరిచి అమ్ముతున్నట్లు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ సాదారణ రూల్స్‌ని అతిక్రమించి మామూలు సమయానికంటే ముందుగానే వైన్స్ తెరిచి కస్టమర్స్‌కు మద్యం అమ్ముతున్న లిక్కర్ మార్ట్ సూపర్‌వైజర్, వైన్స్ ఓనర్‌పై శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్వామివారికి పట్నాలు వేసి మొక్కులు చెల్లింపు


స్వామి వారికి పట్నం వేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, మే 9, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని భువనగిరి బిఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ గురువారం స్వామి వారిని దర్శించుకొని పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అయన వెంట జడ్పీటిసి సిద్దప్ప, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎర్పుల మహేష్, కొండ శ్రీధర్, నర్సింలుగౌడ్, గొల్లపల్లి కిష్టయ్య, మెరుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌కు ఘన స్వాగతం

**కొండపాక, మే 9, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ కరీంనగర్‌లో రోడు షోకు గురువారం హైదరాబాద్ నుండి కరీం నగర్ వెళ్తుండగా రాజీవ్ రహదారిపై కుకునూరుపల్లి, దుద్దెడ గ్రామాల్లో కార్యకర్తలు కెసిఆర్ కాన్వాయ్‌కి ఘనస్వాగతం పలికారు. కేసీఅర్ కార్యకర్త లకు బస్సులో నుండే అభివాదం చేశారు. రోడ్డుకు ఇరువైపుల కార్యకర్తలు నిలబడి జై కేసీఅర్, జైతెలంగాణ అంటూ నివాదాలు చేశారు. కార్యకర్తలు వివిధ గ్రామల నుండి కేసీఅర్‌కు స్వాగతం పలకడానికి తరలి వచ్చి హారతి పట్టారు. కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావడంతో రాజీవ్ రహదారి గులాభి మయమైపోయింది. కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు బస్సు నుండి అభివాదం చేస్తున్న దృశ్యం

# అనుమతులు లేని స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్‌లు సీజ్

## మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ రఘునాథస్వామి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 9, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా పరిధిలోని కూకట్‌పల్లిలో లేయర్స్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్‌లు అనుమతులు లేకుండ, లైసన్స్ లేకుండ నడుపుతున్నందున విచారణ నివేధిక ఆధారంగ వాటిని సీజ్ చేసినట్లు మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి తెలిపారు. గురువారం విచారణ నివేదిక ఆధారంగ లేయర్స్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్‌లు అవసరమైన అనుమతులు లేకుండ నడుపుతున్నందున గుర్తించినట్లు, అదనంగ యాజమాన్యం అక్రమంగ దంత వైద్యులను నియమించిందని, క్లినిక్‌లో చర్మ సంబంధమైన ప్రక్రియలను నిర్వహించటానికి వారిని అనుమతించిందని ఆరోపించారు. ఈ పరిశోధనల వెలుగులో ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాథస్వామి తన బృందంతో కలిసి లేయర్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్‌లను గురువారం సీజ్ చేయటం జరిగిందన్నారు. దీనిలో డిఎంఅండ్‌హెచ్‌ఓతో పాటు సందర్శించిన వారిలో వైద్య బృందం డిడి జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గీతాప్రసాద్, కూకట్‌పల్లి యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య, పిఎస్ కెపిహెచ్‌బి ఎస్ఐ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌లు ఉన్నారు. అయితే లేయర్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ సీజ్ కోసం పోలీసు శాఖ అధికారులతో పాటు పాల్గొని పంచనామా నిర్వహించటం జరిగిందన్నారు. ప్రజలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఎదురు అయినపుడు, లేదా నకిలీ వైద్యుల ప్రమేయం లేకుండ అనధికారికంగ వైద్య విధానాలపై అనుమానం ఉంటే వెంటనే డిఎంఅండ్‌హెచ్‌ఓకు తెలియజేయాలన్నారు. సమాజం భద్రత, శ్రేయస్సును నిర్ధారించటంలో ప్రజల సహకారం, ముఖ్యమని ఆయన అన్నారు. అటువంటి నివేధికలు ఏవైనా ఉంటే క్షుణ్ణంగ పరిశీలించి పరిశోధన చేయబడుతుందని బాద్యులు తగిన చర్యలు తీసుకుంటారన్నారు. ప్రజా ఆరోగ్యం పరిరక్షించటం, వైద్య సేవల సమగ్రతను కాపాడటం తన ప్రధాన కర్తవ్యమని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథ స్వామి స్పష్టం చేశారు.



మేడ్చల్ జిల్లా పరిధిలోని కూకట్‌పల్లిలో అనుమతులు లేకుండ నడుపుతున్న లేయర్స్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్‌లు సీజ్ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి,పాల్గొన్న అధికారులు,సిబ్బంది దృశ్యం

